# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 27-11-2024** **సమయం : 1.20 గంటలు**

---

# ముఖ్యాంశాలు

**1.** **రాష్ట్రంలో జల్‌జీవన్ మిషన్ ద్వారా రక్షిత తాగునీరును అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని ఉపముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.**

**2.** **ఎన్డీయే కూటమి ప్రభుత్వం అభివృద్ధితో పాటు, సంక్షేమాన్ని అమలు చేస్తోందని రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు.**

**3.** **రాష్ట్రంలో గుంతలు లేని రహదారులే లక్ష్యంగా మరమ్మతు పనులను నిర్వహిస్తున్నామని రహదారులు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి వెల్లడించారు.**

**4.** **రాష్ట్ర ప్రభుత్వం త్వరలో నిర్వహించనున్న మెగా డీఎస్సీ పాఠ్యాంశాలను పాఠశాల విద్యాశాఖ ఈరోజు విడుదల చేసింది.**

**5.** **దేశంలోనే మొదటిసారిగా వర్చువల్ ఇంటరాక్షన్ విధానంలో ఈరోజు చిత్తూరుజిల్లా కుప్పం సర్వసభ్యసమావేశాన్ని నిర్వహించారు.**

==========================

రాష్ట్రంలో జల్‌జీవన్ మిషన్ పథకం కింద ఇంటింటికి రక్షిత తాగునీరును అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని ఉపముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ఢిల్లీలో పర్యటిస్తున్న ఆయన ఈరోజు పాత్రికేయులతో మాట్లాడుతూ...

..వాయిస్... 28 సెకన్లు

-------------------------

ఎన్డీయే కూటమి ప్రభుత్వం అభివృద్ధితో పాటు, సంక్షేమాన్ని అమలు చేస్తోందని రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామివారిని ఈరోజు మంత్రి దర్శించుకున్నారు. అనంతరం ఆలయం వెలుపల ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందిస్తోందన్నారు. ప్రభుత్వ ప్రోత్సాహకాలతో రాష్ట్రానికి పెట్టుబడులతో పాటు, పరిశ్రమలు వస్తున్నాయని మంత్రి వివరించారు.

-------------------------

రాష్ట్రంలో సంక్రాంతి పండుగ నాటికి గుంతలు లేని  రహదారులే లక్ష్యంగా  మరమ్మతు పనులను నిర్వహిస్తున్నామని రహదారులు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి తెలిపారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయం నుండి రహదారి పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో మంత్రి నిన్న సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రహదారులు ఎక్కువ కాలం మన్నేలా,  మరమ్మతు పనులు పూర్తి నాణ్యతతో ఉండాలన్నారు. రహదారి పనులను వేగవంతంగా పూర్తి చేయడానికి ప్రణాళికా బద్ధంగా  చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

---------------------------

సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలనీ విజయవాడ నగర పోలీస్ కమిషనర్ ఎస్. వి. రాజశేఖర్ బాబు అన్నారు. విజయవాడ సిద్ధార్థ మహిళ కళాశాలలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పోలిస్ కమీషనర్ మాట్లాడుతూ అపరిచితుల నుంచి ఫోన్లకు వచ్చే మెసేజ్ లు, మెయిల్స్‌కు స్పందించవద్దని చెప్పారు. లోన్‌యాప్, లాటరీ తగిలిందంటూ వచ్చే ఫోన్ కాల్స్‌తో అప్రమత్తంగా ఉండాలని కమిషనర్  సూచిస్తూ,

వాయిస్ 30 సెకన్లు

---------------------------

కేంద్ర పర్యాటక, సాంస్కృతికశాఖ, సంగీత నాటక అకాడమీ, రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటకశాఖలు సంయుక్తంగా వచ్చే నెల 6 నుంచి 8వ తేదీ వరకు విజయవాడలో 'కృష్ణవేణి సంగీత నీరాజనం' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు  పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ఒక ప్రకటనలో తెలిపారు.  విజయవాడలోని తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో  కార్యక్రమాలను నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. ఇందులో భాగంగా ఆంధ్ర సాంస్కృతిక వైభవం, వారసత్వం, సంప్రదాయాలతోపాటు రాష్ట్రంలో ప్రసిద్ధ వంటకాలు, హస్తకళలు, చేనేత వస్త్రాలకు ప్రాచుర్యం కల్పించనున్నామని తెలిపారు.

---------------------------

రాష్ట్ర ప్రభుత్వం త్వరలో నిర్వహించనున్న మెగా డీఎస్సీ  పాఠ్యంశాలను  పాఠశాల విద్యాశాఖ ఈ రోజు విడుదల చేసింది. అభ్యర్థుల పరీక్షల  సన్నద్ధత కోసం ముందుగా సిలబస్‌ను విడుదల చేసినట్లు పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ విజయరామరాజు తెలిపారు. ఖజూంంఎ2024.ఖజూఎటంం.అఅ వెబ్‌సైట్ నుంచి అభ్యర్థులు డీఎస్సీ పాఠ్యంశాలను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని సూచించారు.

---------------------------

దేశంలోనే మొదటిసారిగా వర్చువల్ ఇంటరాక్షన్ విధానంలో ఈరోజు చిత్తూరుజిల్లా కుప్పం సర్వసభ్యసమావేశాన్ని నిర్వహిస్తున్నామని శాసనమండలి సభ్యులు శ్రీకాంత్ తెలిపారు. కుప్పంలో ఆయన మాట్లాడుతూ...  కుప్పం మండల పరిధిలోని 29 గ్రామ సచివాలయాలను అనుసంధానం చేస్తూ ఈ సమావేశాన్ని నిర్వహించామన్నారు.  వర్చువల్ ఇంటరాక్షన్ విధానం ద్వారా సచివాలయాలను పూర్తి స్థాయిలో పర్యవేక్షిస్తూ ప్రజలకు పారదర్శక పాలన అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

---------------------------

ఫంగాల్ తుఫాన్ ప్రభావంతో తిరుపతి జిల్లా వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్  తెలిపారు. లోతట్టు ప్రాంతాల్లో ఉన్న వారిని అధికారులు ఎప్పటికప్పుడు

అప్రమత్తం చేస్తున్నట్లు చెప్పారు. జిల్లా వ్యాప్తంగా కంట్రోల్ రూంలు ఏర్పాటు చేశామన్నారు. ప్రజలు సహాయం కోసం తిరుపతి కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 0877-2236007 నెంబర్‌ను సంప్రదించవచ్చని చెప్పారు. అలాగే గూడూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో సూళ్లూరుపేట, శ్రీకాళహస్తి ఆర్ డి ఓ కార్యాలయాల్లోనూ కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేశామని, ఎలాంటి ప్రాణ, ఆస్తినష్టం జరుగకుండా ముందస్తు చర్యలు చేపట్టామని కలెక్టర్ వివరించారు.

---------------------------

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లా వీరబల్లి మండలం, ఉప్పరపల్లెలో మంత్రి నిన్న పర్యటించారు. దీనిపై మరిన్ని వివరాలను అన్నమయ్య జిల్లా ఆకాశవాణి ప్రతినిధి ఎన్.సుదర్శన్ రెడ్డి అందజేస్తారు.

వాయిస్ (30 సేకన్లు )

---------------------------

దేశాభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలని శ్రీ సత్యసాయి జిల్లా నెహ్రూ యువ కేంద్ర అధికారి మణికంఠ అన్నారు. జిల్లాలోని కదిరిలో నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి "యువ ఉత్సవ్" కార్యక్రమాన్ని ఈరోజు ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా యువ కేంద్ర అధికారి మణికంఠ మాట్లాడుతూ యువత సాధికారతకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని చెప్పారు. యువ ఉత్సవ్ వంటి కార్యక్రమాలు యువతకు స్ఫూర్తిదాయకంగా ఉండడంతోపాటు వారి ప్రతిభాపాటవాలను ప్రదర్శించేందుకు దోహదపడతాయని తెలిపారు.

---------------------------

రాష్ట్రంలోని ప్రస్తుత వాతావరణ పరిస్థితులను అమరావతిలోని భారత వాతావరణ కేంద్రం అధికారి వి.ఎస్.ఎమ్.రాజు కొద్దిసేపటి క్రితం ఆకాశవాణి విజయవాడ కేంద్ర ప్రాంతీయ వార్తావిభాగానికి తెలియజేస్తూ......

.....వాయిస్.... 25 సెకన్లు....

---------------------------

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని విజయనగరం జిల్లా సంయుక్త కలెక్టర్ ఎస్.ఎస్. శోభిక కోరారు. జిల్లాలోని సీతానగరం మండలం రైతు సేవా కేంద్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఈరోజు ఆకస్మిక తనిఖీలను నిర్వహించారు. అనంతరం ధాన్యం కొనుగోళ్లపై మిల్లర్లు, సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ, రైతులకు ఇబ్బందులు లేకుండా పంట కొనుగోలు, నగదు చెల్లింపుపై ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలిచ్చిందని చెప్పారు. వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ధాన్యం కొనుగోళ్లు మరింత వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.

=====================